సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్

మల్కాజిగిరి: మల్కాజిగిరి అభివృద్ధికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్ అన్నారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సీతారాంనగర్, బలరాంనగర్‌లలో సుమారు రూ.38 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఆయన జీహెచ్‌ఎంసీ అధికారులు, కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ గతంలో సీతారాంనగర్, బలరాంనగర్‌లలో భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టామన్నారు. ప్రస్తుతం సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించామని తెలిపారు. మల్కాజిగిరి డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి కుప్పలను వెంటనే తొలగించాలి



మట్టి కుప్పలను తొలగించాలని సూచిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

మల్లాపూర్: నాచారం పెద్ద నాలా నుంచి తొలగించిన పూడికతీత మట్టిని వెంటనే తొలగించాలని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ శుక్రవారం అన్నారు. పూడికతీత మట్టితో స్థానికంగా ఉన్న వ్యాపారుస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మట్టిని త్వరగా తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ నేతలు యాదగిరి, కట్ట బుచ్చన్న గౌడ్, లక్ష్మణ్, కిట్టు, యాకీ తదితరులు పాల్గొన్నారు.

యువ వికాసానికి అర్హులనే ఎంపిక చేయండి



అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సునీత, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్

మల్కాజిగిరి: రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి పక్షపాతం లేకుండా, షరతులు లేకుండా లబ్దిదారులను ఎంపిక చేయాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్, మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ కోరారు. మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ప్రాజెక్ట్ ఆఫీసర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు జేపీసీ వెంకన్న, హన్మంతరావు, రాముయాదవ్, మధుసూదన్‌రెడ్డి, సతీష్, భాగ్యానంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషిచేస్తా

బీజేఎంసీ అధ్యక్షుడు డాక్టర్ నాగార్జున



బీజేఎంసీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న డాక్టర్ నాగార్జున

అల్వాల్: కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని భారతీయ జనతా మజ్దూర్ సెల్(బీజేఎంసీ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాగార్జున తెలిపారు. మచ్చబొల్లారం డివిజన్‌కు చెందిన డాక్టర్ నాగార్జున బీజేఎంసీ రాష్ట్ర అధ్యక్షుడిగా శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కోసం ఐక్యంగా, కార్మికుల సంక్షేమం కోసం నిబద్ధతతో బీజేఎంసీ పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి కార్మికుడి పట్ల బాధ్యత తీసుకొని వారికి గౌరవం తీసుకొస్తానని అన్నారు. కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తే ఊరుకునేది లేదని, వారికి న్యాయంగా అందించాల్సిన ఈఎస్‌ఐ, పీఎఫ్ అందేలా చూస్తానని తెలిపారు. అనంతరం బీజేఎంసీ జాతీయ నాయకులతో కలిసి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కలిశారు. కార్యక్రమంలో బీజేఎంసీ జాతీయ అధ్యక్షుడు అర్ణబ్ చాటర్జీ, జాతీయ చైర్మన్ భిశ్వప్రియ రాయ్, జాతీయ కార్యదర్శి ప్రశాంత్, జాతీయ యువజన అధ్యక్షుడు దీపక్‌శర్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఖాలీపతుళ్ల తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ సిందూర్‌తో సత్తాచాటిన భారత్

ఎంపీ ఈటల రాజేందర్



నేరేడ్‌మెట్ తిరంగా ర్యాలీలో ఎంపీ ఈటల రాజేందర్

అల్వాల్: ప్రపంచంలో అగ్రగామిగా ఎదుగుతున్న భారత్‌ను చూసి ఓర్వలేకనే టెర్రరిస్టు కార్యకలాపాల ద్వారా భారత్‌లో అలజడి సృష్టించాలని పాకిస్తాన్ పన్నాగం పన్నిందని ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దాన్ని తిప్పికొట్టిందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నేరేడ్‌మెట్‌లో శుక్రవారం రాత్రి నిర్వహించిన తిరంగా ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెహల్గాం దుర్ఘటన తర్వాత పాకిస్తాన్ టెర్రరిస్టు క్యాంపులపై దాడి చేసి భారత్ తన సత్తా ఏమిటో ప్రపంచానికి చాటిందన్నారు. దాంతో యుద్ధం ఆపండి అంటూ పాకిస్తాన్ మోకరిల్లిందన్నారు. మనల్ని ఇసుకతో కొడితే మనం రాయితో కొట్టి జవాబు చెబుతామన్నారు. భారత సైన్యానికి ప్రధాన మంత్రి మోదీకి మద్దతు తెలుపుతూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపడానికి నిర్వహించిన తిరంగా ర్యాలీలో వందలాది మంది మాజీ సైనికులు, యువత పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఎన్‌వీఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి, సునీత యాదవ్, శ్రవణ్, నాయకులు గోపు రమణారెడ్డి ప్రసన్న, గీతామూర్తి, ఆర్కే శ్రీనివాస్, రామకృష్ణ, గోపురమణారెడ్డి, మాణిక్యరెడ్డి, దండుగుల వెంకటేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ఉప్పల్: ఉపాధ్యాయులు సాంకేతికతను అందిపుచ్చుకొని విద్యాబోధన చేయలని మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి విజయకుమారి సూచించారు. ఉప్పల్ జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఐదు రోజుల మండల స్థాయి ప్రాథమిక ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు అత్యాధునిక టెక్నాలజీ ఏఐ వంటి వాటిని వాడాలని సూచించారు. దీంతోనే వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని తెలిపారు. శిక్షణ కాలాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులకు ఉపయోగపడేలా కృషి చేయాలని సూచించారు.



శిక్షణ తరగతులను సందర్శించి సూచనలిస్తున్న డీఈవో విజయకుమారి

అభివృద్ధి పనులకు రూ.1.70 కోట్ల నిధులు మంజూరు

ఉప్పల్: ఉప్పల్ డివిజన్ పరిధిలో నిర్వహించే పలు అభివృద్ధి పనులకు శుక్రవారం నిధుల మంజూరు పత్రాన్ని ఆయా కాలనీల ప్రతినిధులకు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇన్‌చార్జి మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఉప్పల్ గాంధీనగర్‌లోని రాజీవ్ కల్యాణ మండపంలో అదనంగా చేపట్టే అభివృద్ధి పనులకు రూ.85లక్షలు మంజూరు చేసిన పత్రాన్ని సంబంధిత కాలనీ సంక్షేమ సంఘాలు, కాలనీ ప్రతినిధులకు అందజేశారు. గాంధీనగర్ శ్మశానవాటిక అభివృద్ధికి రూ.87 లక్షలు మంజూరైనట్లు, ఆ పత్రాలను స్థానికులకు అందజేశారు. ఉప్పల్ డివిజన్ శాంతినగర్ శ్మశానవాటిక అభివృద్ధి పనులకు రూ.90 లక్షలు మంజూరైనట్లు పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో ఉప్పల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బాకారం లక్ష్మణ్, ఏచూరి యాదగిరి, లింగంపల్లి రామకృష్ణ, తిక్క ప్రకాశ్, తిరుపతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



నిధుల మంజూరు పత్రాలను స్థానికులకు అందజేస్తున్న పరమేశ్వర్‌రెడ్డి

ఆధునిక పద్ధతులతో సాగుచేయాలి

శామీర్‌పేట్: ఆధునిక పద్ధతిలో కూరగాయ పంటలను సాగుచేసి అధిక దిగుబడులు సాధించాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలుయాదవ్ అన్నారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీఓఈ) జీడిమెట్ల ఆధ్వర్యంలో శుక్రవారం ఉద్యాన పంటలపై నూతన వ్యవసాయ పద్ధతులపై ఒకరోజు రైతు శిక్షణ శిబిరం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఉద్యానశాఖ అధికారులు ఇస్తున్న సూచనలను పాటిస్తూ నూతన పద్ధతులలో పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొంది ఆర్థికంగా రైతులు ఎదగాలని సూచించారు. కూరగాయల పంటలలో వచ్చే పురుగులు, వ్యాధుల నివారణ పై శిక్షణ ఇచ్చారు.

మెట్రో చార్జీల పెంపుపై నిరసన

ఉప్పల్: మెట్రో చార్జీల పెంపుపై ప్రొగ్రెసివ్ యూత్ లీగ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ప్రయాణికులు, పలు సంఘాల ప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. మెట్రో చార్జీల పెంపుతో ప్రయాణికులపై ప్రతి నెలా అదనంగా ఆర్థిక బారం పడుతుందని వారు తెలిపారు. టికెట్ ద్వారా వచ్చే ఆదాయంలో నష్టాలు వస్తున్నాయనే సాకుతో సామాన్య ప్రజలపై భారం వేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ప్రయాణికుడు సేఫ్‌గా, తక్కువ సమయంలో, అతి తక్కువ చార్జీలను వసూలు చేయాలే తప్ప వ్యాపారంగా చూడకూడదన్నారు. మెట్రో ధరలు పెంచుతూ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో వన్ డే మెట్రో బైకాట్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఎస్. ప్రదీప్, గ్రేటర్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.రవికుమార్, బి.ఎస్. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ప్రొగ్రెసివ్ యూత్ లీగ్ ప్రతినిధులు, ప్రయాణికులు

గురుకులాల్లో నాణ్యమైన విద్య

మౌలాలి: మౌలాలిలోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల, సనత్‌నగర్ బాలికల పాఠశాలలో అర్హులైన వారిని చేర్పించాలని ప్రిన్సిపాల్ మాధవి రెడ్డి కోరారు. ఉపాధ్యాయులతో కలిసి శుక్రవారం దమ్మాయిగూడలో అడ్మిషన్ స్టాల్‌ను ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5 నుంచి 10వ తరగతి వరకు, ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో ఖాళీగా ఉన్న మైనార్టీ సీట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాల, కళాశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సదుపాయాలు, నాణ్యమైన విద్యాబోధన వివరిస్తూ కరపత్రాలు ముద్రించి పంపిణీ చేశారు. అర్హులైన వారంతా జూన్ నెలాఖరు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.



గురుకుల మైనార్టీ సీట్లపై కరపత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు



ఉప్పల్: చిలుకానగర్ 33/11 ఎన్‌జీఆర్‌ఐ విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి 10.30 గంటల వరకు నార్త్ కల్యాణపురి, జమీద్‌నగర్, సీతారామ కాలనీ, బ్యాంక్ కాలనీ, అంబేడ్కర్ నగర్, ఈస్ట్ కల్యాణపురి, బాలాజీ ఎన్‌క్లేవ్, రాఘవేంద్ర కాలనీ, టీచర్స్ కాలనీ, అజ్మత్ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ నిఖిల్ నర్సింగరావు తెలిపారు. ఎన్‌జీఆర్‌ఐ 11 కేవీ విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10.30 గంటల నుంచి 11 గంటల వరకు గణేష్‌నగర్, సెవెన్‌హిల్స్ కాలనీ, సాయిరాంనగర్, శ్రీనివాస హైట్స్ అపురూప జగపతి హైట్స్ తదితర ప్రాంతాల్లో కరెంటు సరఫరా ఉండదన్నారు.

కాప్రా: విద్యుత్ మరమ్మతులు, విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపుతో సైనిక్‌పురి సబ్ స్టేషన్ పరిధిలో శనివారం పలు కాలనీలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఏఈ సత్యనారాయణ తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ లైన్, చిల్డ్రన్స్ పార్క్ ఏరియా, తహసీల్దార్ కార్యాలయ ప్రాంతం, డిఫెన్స్ కాలనీ, జేజే నగర్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

- **హబ్సిగూడ ఫీడర్ పరిధిలో..**

11 కేవీ హబ్సిగూడ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కాకతీయనగర్, వీధి నంబర్ రెండు, మూడు, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వి.గణేష్ తెలిపారు.

మేడిపల్లి: 11కేవీ ధరణికాలనీ ఫీడర్ పరిధిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనుల మరమ్మతుల కారణంగా 33/11 కేవీ పీఅండ్‌టీ కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు వినయనగర్, శ్రీనివాస్‌నగర్, పంచవటి కాలనీ రోడ్డు నంబర్-1, 2, గ్రీన్ ల్యాండ్స్ కాలనీ, విహారికా కాలనీ, కాకతీయ నగర్ కాలనీ, ధరణి కాలనీ, సాయినగర్ ఈస్ట్, సాయిరాం కాలనీ, డిమార్ట్, క్రోమా, సాయిహిల్ కాలనీల్లో కరెంట్ నిలిపి వేయబడుతుందని ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

- 11కేవీ పెద్దమ్మగుడి ఫీడర్ పరిధిలో 33/11 కేవీ చెంగిచెర్ల సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు జైశ్రీరాం కాలనీ, కనకదుర్గా నగర్, అణుశక్తి నగర్, సిరిపురం కాలనీ, గాంధీ నగర్, పెద్దమ్మ గుడి ఏరియాల్లో కరెంటు సరఫరా ఉండదు.
- 11కేవి ప్రగతి నగర్ ఫీడర్ పరిధిలో 33/11 కేవీ పీఅండ్‌టీ కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు కమలా నగర్, సుమా రెసిడెన్సీ, అయోధ్య కాలనీ, గురు ఎన్‌క్లేవ్, భగత్‌సింగ్ కాలనీల్లో కరెంటు నిలిపివేయబడుతుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ హరినాథ్ సగ్గు ఓ ప్రకటనలో తెలిపారు.

మల్కాజిగిరి: 33/11 కేవీ వినాయక్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ దేవినగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు కృప కాంప్లెక్స్, శ్రీకృష్ణనగర్, సీతారాంనగర్, సైనిక్‌నగర్, రామబ్రహ్మనగర్, దేవినగర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. 11 కేవీ ట్యాంక్‌బండ్ ఫీడర్ పరిధిలోని మినీ ట్యాంక్‌బండ్, బలరాంనగర్, సీతారాంనగర్, శారదానగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు.

- **11కేవీ ఎస్‌ఎండీసీ ఫీడర్ పరిధిలో..**

11కేవీ ఎస్‌ఎండీసీ(కల్యాణ్‌నగర్ ఫీడర్ మరమ్మతులు చెట్ల కొమ్మల నరికివేత కారణంగా కల్యాణ్‌నగర్, ఎస్‌ఎండీసీ కాలనీ, ఈస్ట్ ఆనంద్ బాగ్, బ్యాంక్ కాలనీ, తాళ్లబస్తీతో పాటు 11 కేవీ ఈస్ట్ చంద్రగిరి కాలనీ, శివగౌరి ఎన్‌క్లేవ్, నలంద పాఠశాల పులపల్లి బాలయ్య కాలనీ, ఎన్‌బీహెచ్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

కాప్రా చెరువును ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి

కాప్రా: జీహెచ్‌ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ శుక్రవారం కాప్రా చెరువును సందర్శించారు. కలుషిత జలాలు చెరువులో కలవకుండా ఉండేందుకు నిర్మాణంలో ఉన్న స్ట్రామ్ వాటర్ డ్రైన్‌లను పరిశీలించారు. చెరువు వద్ద వాకింగ్ ట్రాక్ మరమ్మతులు, వీధి దీపాలతో పాటు పచ్చదనం పెంపు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్థానిక ప్రజలకు మంచి పర్యావరణ అనుభూతిని కలిగించేలా చెరువును ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. చెరువులో కలుషిత వాటర్ కలవకుండా స్ట్రామ్ వాటర్ పనులు పూర్తయితే కేవలం వర్షపునీరు మాత్రమే చెరువులోకి చేరుతుందని, తద్వారా నీటి నాణ్యత మెరుగుపడటంతో పాటు పర్యావరణ సమతుల్యత కాపాడినవారమవుతామని తెలిపారు. వర్షాకాలంలోపు ఈ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుచరిత, కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్, స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, ఇతర అధికారులు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.



కాప్రా చెరువును సందర్శిస్తున్న జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్





సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220376
9912225470
9912220571